
# దమయంతి

డా॥ మంతెన సూర్యనారాయణరాజు



**"దమయంతీ! ఓ దమయంతీ! నిన్నేనే! ఎక్కడ చచ్చావ్?" అంటూ అరిచింది శాంత. ఆ పిలుపు వినిపించినట్టు లేదు. శాంత సైకిల్ చెయిర్ ముందుకు తోసుకుంటూ వెళ్లి అసహనంగా మళ్లీ పిలవాలని ప్రయత్నించింది. కానీ దమయంతి అక్కడ లేదు. వాకిట్లో ముగ్గులెడుతూ కనిపించింది.**

చైర్ వరండా వరకూ చేత్తో తోసుకుంటూ వెళ్లింది - "ఏమే నల్ల పీనుగా! ఎన్నిసార్లు పిలవాలే నిన్ను? ఇందాకట్నుంచీ పిలిచి పిలిచి గొంతు నొప్పెట్టింది!" అంటూ దండకం చదివింది శాంత.

"అమ్మగారూ! మీ కేక సరిగా వినిపించలేదు. ముగ్గు తప్పుతుందేమోనని జాగ్రత్తగా పెట్టాను. ఎలా ఉందో చూసి చెప్పండి!" అంది తను పెట్టిన ముగ్గు చూసి తానే మురిసిపోతూ.

శాంత దాన్ని చూడకుండానే "నీ ముఖంలా ఉంది!" అంది.

దమయంతి ముఖం చిన్నబోయింది. తన యజమానురాలు ఎప్పుడు ఏది చేసినా బాగుంది అనడం తానసలు ఆ ఇంట్లో ప్రవేశించాక వినలేదు.

లోపలకెళ్లి ముగ్గుబుట్ట జాగ్రత్త పెట్టి చేతులు కడుక్కొచ్చి తన యజమానురాలు కూర్చున్న సైకిల్ చైర్‌ని లోపలకి తోసుకుంటూ వెళ్తూ - "బాబుగారింకా రాలేదేంటమ్మా?" అని శాంతను అడిగింది.

"నాకేం తెలుసు? ఆయనెప్పుడొస్తారనేది నేను ముందుగా కల గన్నాననటావా? వెళ్లారుగా ... ఎప్పుడో అప్పుడు తిరిగి రాకపోరులే!" చేతిలో ఉన్న 'ఆంధ్రప్రభ' వీక్లీలో పేజీలు తిరగేస్తూ అంది. దమయంతి పళ్లరసం తీసి శాంతకిచ్చింది. ఆమె దాన్ని గటగటా రెండు గుక్కల్లో తాగేసింది. ఖాళీ గ్లాసు తీసుకెళ్లిపోయింది దమయంతి.

పోర్టికోలో కారు ఆగిన శబ్దం అయింది. దమయంతి పరుగు పరుగున వెళ్తుంటే శాంత దాని సంబరాన్ని చూసి ఆశ్చర్యంగా - "ఒసేయ్ దమయంతీ! ఏవిటే ఆ పరుగు! పడేవు, జాగ్రత్తగా నడు! లేకపోతే నా గతే నీకూ పడుతుంది!" అని వినిపించేలా అంది.

ఆమె మాటలు దమయంతికి వినిపించలేదు. శ్యామలరావు బ్రీఫ్‌కేసుతో పాటు దమయంతి, డిక్కీ తెరిచి రెండు చీపుళ్లు, బాక్ సీట్లో ఉన్న పళ్ల బుట్టా కూడా లోపలకి మోసుకొచ్చింది.

శ్యామలరావు లోపలకొస్తూ భార్యను విష్ చేస్తూ, "శాంతా! మందులు వాడుతున్నావా? టైమ్‌కి దమయంతి మందులిస్తోందా?" అని అడిగాడు.

"ఆఁ ఇస్తోంది. ఇన్ని రోజులు కాంపేశారేవిటి ముంబాయిలో? ఏ విదేశీ చిలకలైనా దొరికాయా ఏమిటి?" పెడసరంగా అడిగింది.

ఆ మరుక్షణంలో శ్యామలరావు ముఖం కందగడ్డలా మారిపోయింది. చిరాకుతో అడుగులు ముందుకు వేస్తూ తన గదిలోకి వెళ్లిపోయాడు. డ్రైవర్ తాళాలు శాంతకిచ్చి వెళ్లిపోతుంటే, ఆమె అతన్ని చేతి సైగతో దగ్గరకు రమ్మన్నట్లు పిలిచింది, "అయ్యగారిని ఎక్కణ్ణుంచి తీసుకొస్తున్నావు?" అంటూ అనుమానంగా ప్రశ్నించింది.

"ఎయిర్ పోర్టునుంచమ్మా!" అన్నాడు.

"ఓహో! అలాగా ...! నువ్వెళ్లిరా!" అంటూ వీల్ చైర్ లోపలివైపుకు తిప్పుకుని తోసుకుంటూ ముందుకు వెళ్లిపోయింది.

● ● ●

స్నానం చేసి డ్రెస్ ఛేంజ్ చేసుకుని

శ్యామలరావు విస్కీ బాటిల్ ఓపెన్ చేసి ఫ్రిజ్‌లో ఉన్న ఐస్ ముక్కలు గ్లాసులో వేసుకుని రెండు ఔన్సుల విస్కీ పోసి లీజర్‌లీగా తాగుతూ సిగరెట్ వెలిగించాడు. అతినికి ఎదురుగా ముందుభార్య కీ॥శే॥ పద్మ ఫొటో కనిపించింది. ఎందుకనో శ్యామలరావు మనసు ఆ క్షణాన వికలమయింది. బాటిల్ భద్రపరిచి ఆమె ఫొటో దగ్గరకు నెమ్మదిగా అడుగులేస్తూ వెళ్లి తదేకంగా చూస్తూ ఉండిపోయాడు. అమాయకంగా ఆమె కళ్లు తననే చూస్తున్నాయి. అతనికి తెలియకుండా అతని కళ్లు సజలాలైపోయాయి. బాధ పెల్లుబుకింది.

"సారీ, పద్మా! ఈ తాగుడు త్వరలో మానేస్తాను. ఈ రాక్షసి బాధనుండి విముక్తికోసం దీన్ని అలవాటు చేసుకున్నాను. ఏం చెయమంటావు? నీలా ఆదరించి, లాలించి, బుజ్జగించి ఆకట్టుకునే బుద్ధి శాంతకు లేదు. అంతా అసహనం. పైపెచ్చు కాళ్లు విరగిన దగ్గరనుంచీ నన్నో రక్కసిలా పీక్కుతింటోంది. పిల్లా పీచూ లేకపోయినా బాధపడలేదు, దీని సాధింపులు, దెప్పుళ్లు చూస్తే నాకు జీవితంమీదే విరక్తి కలగుతోంది. నీ దగ్గరకొచ్చేయమంటావా? మరి ... ఈ ఆస్తి ...." అంటూ ఏదో చెప్పుకుపోతూనే ఉన్నాడు.

పద్మ గలగల నవ్వినట్లయింది. కానీ అది జరగని పని. వెనక్కి తిరిగి చూస్తే ఆ నవ్వింది శాంత. తలుపులేసుకోకపోవడంతో ఈ దెయ్యం ఇక్కడికీ దాపురించింది అనుకున్నాడు.

శాంత పుల్లవిరుపుగా - "పోయిన భార్యతో ఏదో నా మీద వెళ్లబోసుకుంటున్నట్టున్నారు. అది ఒట్టి ఫొటో అనే సంగతి మాత్రం మరిచిపోకండి! దమయంతి అన్నం వడ్డించింది వెళ్లి భోజనం చేసొచ్చి తాపీగా ఆవిడతో మిగిలింది వెళ్లబోసుకోండి!" అంటూ వైర్ చేతులతో వేగంగా తోసుకుంటూ వెళ్లిపోయింది.

శ్యామలరావుకి ఆమె ధోరణి కోపం తెప్పించినా, దాన్ని కంట్రోల్ చేసుకుని భోజనానికి బయలుదేరాడు.

దమయంతి కొసరి కొసరి అన్నీ అడిగి వడ్డించి తన యజమానిచేత తినిపించింది. శ్యామలరావుకి దమయంతిలో పద్మ కనిపించినట్లయింది. మనిషి నలుపైనా దమయంతి ముక్కూ మొహం చాలా అందంగా ఉంటాయి. లేచి తన గదిలోకి వెళ్తూ "దమయంతీ! ఎన్నాళ్లిలా మాకు సేవలు చేస్తూ పెళ్లి చేసుకోకుండా ఉండిపోతావు?" అంటూ అడిగాడు శ్యామలరావు.

"రాతెలా ఉంటే అలా జరుగుతుంది బాబూ! పెళ్లి మాటెలా ఉన్నా, మీలాంటి ఉత్తముల పుణ్యమా అని ఈ నీడైనా దొరికింది!" అంది కృతజ్ఞతాభావంతో.

గదిలోంచి శాంత గట్టిగా "ఏమే ... నల్లముండా! పక్క వేసి పోవే!" అని అరిచింది.

"వెళ్లు! మీ అమ్మోరు పిలుస్తోంది అక్కడేదో కొంపలంటుకు పోతున్నట్టు! చచ్చేదాకా ఇది మారదు! మనల్ని మాట్లాడనివ్వదు. ఇదే వరస!" అంటూ అక్కడనుంచి వెళ్లిపోయాడు.

యజమానురాలి మంచంమీద పక్క వేసి తనూ ఓ ముద్ద తిని నిద్ర రాకపోవడంతో ఆ రోజు ఇంగ్లీషు పేపరు తిరగేస్తూ అలాగే పరుండిపోయింది.

● ● ●

తెల్లవారేముందు శ్యామలరావు హాల్లో లైటు వేసి ఉండటం చూసి లేచి వెళ్లాడు. పక్క గదిలో శాంత భయంకరంగా గురక పెడుతూ నిద్రపోతోంది. దూరంగా చాపమీద దమయంతి గుండెలమీద పేపరు పెట్టుకుని నిద్రపోతోంది. పేపరు తీసి తనే పక్కనున్న టీపాయ్‌మీద పెట్టాడు. ఆమె ఒంటిపై పైట కూడా తొలిగిపోయింది. తనే ఆమెను తట్టి లేపి, "లైటు తియ్యకుండా పడుకున్నావా, దమయంతీ!" అని తానే లైటు తీసి గదిలోకి వెళ్లిపోయాడు.

దమయంతికి మత్తు వదిలింది. యజమాని ఇంగ్లీషు పేపరు చదువుతున్నట్లు గ్రహించి ఉంటాడనుకుంది. ఎలా? రేపు తెల్లవారాక నన్ను పిలిచి చదువుకున్నదానివి మాకు పని చెయ్యక్కర్లేదు పొమ్మంటే ఏమిటి పరిస్థితి? అని మథనపడసాగింది.

పొద్దున్నే పనిమనిషి వచ్చి పాచి పనులు చక్కబెట్టి వెళ్లిపోయింది. పాలవాడు పాలుపోసి వెళ్లిపోయాడు. శాంత ఇంకా లేచిన జాడ లేదు. గ్యాస్ స్టౌ వెలిగించి కాఫీ పెట్టి శ్యామలరావు గదిలోకి తీసుకువెళ్లింది. శ్యామలరావు మెలకువగానే ఉన్నాడు. ఏదో ఆలోచిస్తున్నట్లుంది. చిన్నగా దగ్గింది దమయంతి.

శ్యామలరావు లేచి నెమ్మదిగా - "దమయంతీ! నువ్వెంతవరకు చదువుకున్నావు?" అని అడిగాడు.

దమయంతి తాను అనుకున్నంత పనీ అయిందనుకుంది. కంగారు కనపడనీయకుండా మిక్కిలి వినయ విధేయతలతో తల వంచి - "నేను చదువుకున్న దాన్నని చెబితే ఎవరూ ఉద్యోగం ... ఐ మీన్ ... పని ఇవ్వరని ఆ రోజు మీతో అబద్ధం చెప్పాను. సారీ, సార్!" అంటూ బతిమలాడింది.

శ్యామలరావు తేలిగ్గా నవ్వేస్తూ, "పరవాలేదులే!



## అసలు సంగతి ఇదా!

ఊర్మిళ ఊరూపటేల్‌తో మూడు నెలలపాటు మహాజోరుగా ప్రేమవ్యవహారం నడిపిన సుమన్ రంగనాథ్ అకస్మాత్తుగా ఉరుతో విడిపోయి, రాహుల్ రాయ్‌తో ప్రేమలో పడింది. ప్రస్తుతం అతన్నుంచీ దూరమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదేమని సుమన్‌నడిగితే, "అతనికి అహంకారమెక్కువ. నన్ను గురించి అయినా పరవాలేదు, నా కుటుంబసభ్యుల గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. తల్లిదండ్రుల డబ్బుతో బ్రతుకుతూ, రోజల్లా నిద్రపోయే వాడితో నాకేమిట్ట?" అంటూంది పెడసరంగా. ఉరు ఏమంటున్నాడంటే-"తన నెత్తిమీదికి తెచ్చుకున్న ఇబ్బందులన్నింటికీ చుట్టూవున్న అందరినీ తిడుతుంటుంది. రాహుల్ రాయ్‌లాంటి చక్కని వ్యక్తిని వదులుకుందంటే ఇక నన్ను గురించి చెప్పనక్కర్లేదు. ఇప్పుడు నేను ప్రశాంతంగా వున్నాను" అంటున్నాడు. కాని ఉరు బిజినెస్ సలహాదారు అనిల్ నిబానీ చెప్పాడసలు సంగతేంటో! "ఆవిడేమో తనకో ఫ్లాట్ కొనిమ్మంది. ఇతను తమ పరిచయం అంత పెరగలేదనుకుని నన్ను సలహా అడిగాడు. ఓ రెండు వారాలపాటు ఆగమన్నా. ఇంతలోనే ఆమెక్కోపమొచ్చి వెళ్లిపోయింది" అన్నాడు. ఇలాగుంటాయన్నమాట సినీరంగంలో ప్రేమలంటే!

నా దగ్గర మామూలుగానే మాట్లాడు. ఎటొచ్చీ మీ అమ్మగారి దగ్గర మాత్రం పనిమనిషిలా మాట్లాడు!" అంటూ కాఫీ కప్పు అందుకున్నాడు.

కాఫీ సిప్ చేస్తున్న యజమానితో "శ్యామలరావుగారూ! నేను పోస్టు గ్రాడ్యుయేషన్‌తోపాటు డిప్లొమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ కూడా పాసయ్యాను. అందుకే ఇలా నటించగలుగుతున్నాను. తల్లితండ్రులు పస్తులు ఉండటం చూడలేక పట్నంలో ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మీ ఇంటి దగ్గర పనికి కుదిరాను. నా వాళ్లకు నేను తప్ప ఎవరూ లేరు. మీరిచ్చే జీతంలో మూడు నాలుగొందలు వాళ్లకు పంపిస్తున్నాను. బతుకు తెరువుకోసం ఈ పని చెయ్యడం తప్పంటారా?" అంటూండగానే ఆమె గొంతు విషాదంతో పూడుకుపోయింది.

"దమయంతీ! ఓ దమయంతీ! ఒసేయ్ నల్లముండా!" అంటూ రంకెలేస్తోంది గదిలోంచి శాంత.

ఖాళీ కప్పు యజమాని నుండి అందుకుని అక్కణ్ణుంచి వెళ్లిపోతూ - "సార్! పొరపాటుగానైనా, సరదాకైనా నా చదువు గురించి అమ్మగారితో మాటమాత్రమైనా అనకండి! నోట మాట జారితే నా ఉద్యోగం ఊడబీకేస్తారావిడ. అప్పుడు ఇంటిల్లిపాదీ పస్తులు పడుకోవాల్సి వస్తుంది!" అంది.

"నీ కా భయం లేదు, వెళ్లు!" అంటూ అభయమిచ్చాడు శ్యామలరావు.

● ● ●

సాయంకాలం శ్యామలరావు ఇంటికి రాగానే, "దమయంతీ! దమయంతీ!" అంటూ ఆత్రుతగా పిలిచాడు. కానీ ఎటువంటి సమాధానం లోపలనుంచి రాలేదు.

శాంత సైకిల్ ఛైర్ తోసుకొస్తూ ముఖం చిట్లిస్తూ "పని పిల్లతో ఏమిటో అంత అర్జెంటు పనులూ, రాచకార్యాలూనూ!" అంటూ సాగదీసింది.

శ్యామలరావు ఆ ఉత్తర క్షణంలో ఆమె చెంప ఛెళ్లుమనిపించాడు. తర్వాత ఎందుకు కొట్టానా అని పశ్చాత్తాపపడ్డాడు.

శాంత మరింత రెచ్చిపోతూ - "ఆగిపోయారే! మీ కసితీరా కొట్టండి! చంపేయండి! అవిటి దాన్నని నా వల్ల మీకెలాంటి సుఖమూ లేదని, ఆ చదువుకున్న నల్ల పిల్ల దమయంతినేసుకునే కులకండి!" అంటూ రోషంగా సైకిల్ ఛైర్ పక్కకు తిప్పుకుని లోపలకెళ్లబోయింది.

ఆమెను అడ్డగిస్తూ శ్యామలరావు ఛీత్కారభావంతో "దమయంతినెక్కడికి వెళ్లగొట్టావో చెప్పు!" అంటూ నిలదీశాడు.

"ఉన్నాయిగా, ఊళ్లో ఫుట్‌పాత్‌లు .. అక్కడ వెతకండి ... మీ అందాల సుందరి దమయంతీదేవి అక్కడ సాక్షాత్కరిస్తుందేమో!" అంటూ వెటకారంగా మాట్లాడింది. ఆమె పెట్టెలో ఉన్న పి.జి., డిప్లొమా సర్టిఫికెట్లు భర్తకిస్తూ "పనిలో పని ... ఇవి అదెక్కడున్నా కనిపిస్తే ఇచ్చేయండి!" అంటూ అతని చేతికి అందించింది శాంత.

"ఛీ! నీచురాలా! ఆమెకూ నాకూ లేని అక్రమ సంబంధం అంటగడతావా? ఆమెకు తెలియకుండా ఆమె సూట్ కేసులో సర్టిఫికెట్లు తీస్తావా? నీలాంటి ఆడది ఆడ జాతికే తల వంపులు తెస్తుంది. అయినా నీలాంటి పశువుతో మాట్లాడడం కూడా పరువు తక్కువే!" అంటూ వేగంగా వెళ్లి కారు స్టార్ట్ చేసి రోడ్డుమీదకి దూసుకుంటూ వెళ్లిపోయాడు.

మెయిన్ రోడ్డుమీద ఎవరో పాతికేళ్ల అమ్మాయి లారీ కింద పడిందని ట్రాఫిక్ జామ్ అయింది. జనం వెహికిల్స్ దిగి గుంపులు గుంపులుగా మూగి ఉన్నారొకచోట.


శ్యామలరావు కారు రివర్స్ చేసుకుని పోదామనుకున్నాడు కానీ ఎందుకనో ఆత్రుతతగా కారు దిగి అటువైపు అడుగులేశాడు. అతని మనసు కీడును శంకించసాగింది. జనాన్ని తోసుకుంటూ ముందుకెళ్లాడు శవాన్ని చూడాలని.

దమయంతి నెత్తురు మడుగులో .... ముఖం మాత్రం ఆనవాలు తెలిసేలా మాంసంముద్దగా కనిపించింది. అంతే! కరెంట్ షాక్ కొట్టినట్లుగా మ్రాన్పడిపోయాడు.

మళ్లీ మనుషుల్లోకి వచ్చినట్లు తేరుకుంటూ, అప్రయత్నంగా "దమయంతీ చనిపోలేదు! చంపబడింది. నా భార్య శాంత అన్న మాటలే ఈటెలై పోటులై ఆమెను చంపేశాయి. ఈ చావుకు కారకురాలు శాంత! శాంతే! ముమ్మాటికీ శాంతే!" అంటూ వెళ్లి కారు డోర్ తీసి దాన్ని బాక్ చేసుకుని ఇంటిముఖం పట్టాడు. కారు ఎలా నడుపుతున్నాడో అతనికే తెలియటంలేదు.

పాపం! కళ్లలో దమయంతి బొమ్మకు నీటిపొర అడ్డు వచ్చింది. ■

## "మంచి చిత్రాలిప్పుడు వస్తాయి!"



**ఇలా** అన్నది 'హమ్మా హమ్మా' సుందరి సోనాలీబెంద్రే. ఈ ఏడాది వచ్చే తన చిత్రాలు తనకు బాగా పేరు సంపాదించిపెడతాయని సోనాలి విశ్వాసం. తనకు నచ్చిన తన చిత్రాలు 'దిల్ జలే, ఇంగ్లీష్ బాబు దేశీ మేమ్' అట. 98లో విడుదలైన 'డూప్లికేట్, మేజర్ సాబ్' చిత్రాల సంగతి? " 'డూప్లికేట్'లో చాలా తక్కువ మేకప్‌లో కనబడ్డాను. అందరూ సోనాలి చాలా అందంగా వుందన్నారు. 'మేజర్ సాబ్'లో నన్ను చూసి సోనాలి సెక్సీగా కూడా కనబడగలదని కితాబునిచ్చారు. అంతేకాదు, ప్రతిభగల నటి అనికూడా అన్నారు. నా నిర్మాతలందరూ నాలో గొప్ప 'స్పార్క్' చూస్తున్నారు కనుకనే నేనింకా నటిగా మిగిలివున్నాను. ఇప్పుడు సూరజ్ బర్జాత్యా చిత్రం 'హమ్ సాథ్ సాథ్ హై'లో చేస్తున్నాను. అందువల్లే చాలా చిత్రాలను తిరస్కరించాల్సి వచ్చింది" అంటూంది సోనాలి. పెళ్లి, కుటుంబసంప్రదాయాల పట్ల నమ్మకం వుంది సోనాలికి. పెళ్లయినవాడితో మాత్రం ఎటువంటి వ్యవహారమూ పెట్టుకోనంది. చూస్తాంగా ఎటువంటి హీరోను పెళ్లాడుతుందో!